


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 158 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 12 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :158 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 12 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## మరో 15 ఏళ్లు మనం ఇలాగే
# బలంగా నిలబడాలి

- ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం
- ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని, సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం
- కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయని వెల్లడి
- విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు





**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు**

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా

- మిగతా2లో



## సున్నిత రంగాలపై ఎప్పుడూ స్పష్టమైన వైఖరితో ఉన్నామని వెల్లడి

- అమెరికాతో వాణిజ్య ఒప్పందం... వాణిజ్య శాఖ కార్యదర్శి కీలక వ్యాఖ్యలు
- అత్యంత కీలకమైన రంగాలను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరిపామన్న వాణిజ్య శాఖ కార్యదర్శి
- రైతులు, మత్స్యకారులు, పాడి పరిశ్రమలను రక్షించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడి

- మిగతా2లో



## ఇకపై స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి..

- జనగణమన కంటే ముందు తప్పనిసరి: 'వందేమాతరం'పై కేంద్రం కీలక నిర్ణయం
- కొత్త నిబంధనలు విడుదల చేసిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ
- ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరి
- అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిక

'వందేమాతరం' గీతాన్ని అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ బుధవారం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది.

- మిగతా2లో



## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు: ఏపీ గవర్నర్ ప్రసంగం...

- రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడిందన్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
- రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిందని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు.సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ

- మిగతా2లో

## గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు



- గవర్నర్ ప్రసంగం అవాస్తవాలు, కల్పితాలతో నిండిన డొల్ల పత్రం అని షర్మిల విమర్శ
- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపణ
- పోలవరం ఎత్తు తగ్గించి, ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, దమ్ముంటే రాజీనామా చేయాలని డిమాండ్

- మిగతా2లో



## ఏం చేద్దాం శ్రీనివాస్?

**అసెంబ్లీ బయట దువ్వాడ శ్రీనివాస్ కు జగన్ పలకరింపు**

- ఏడు నెలల క్రితం వైసీపీ నుంచి దువ్వాడ బహిష్కరణ
- జగన్ తో మాట్లాడే ప్రయత్నం చేసిన దువ్వాడ
- వైసీపీ అవకాశం ఇవ్వకపోతే సొంతంగా పోటీ చేస్తానన్న దువ్వాడ

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ నుంచి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను బహిష్కరించిన సంగతి తెలిసిందే. అయితే, అసెంబ్లీ ప్రాంగణంలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ నుంచి జగన్ బయటకు వస్తున్న సమయంలో ఆయనను దువ్వాడ శ్రీనివాస్ కలిశారు.

- మిగతా2లో

## వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

**మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన**

- చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం
- వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన
- హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.

- మిగతా2లో



## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**కేంద్రంపై రాహుల్ గాంధీ ఫైర్**

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- ఆర్థిక మంత్రి నవ్వుతూ ఉంటారు.. మన డేటాతో ఏం చేశారని లోక్‌సభలో ప్రశ్న
- ఈ ఒప్పందంతో దేశ టెక్స్‌టైల్ పరిశ్రమ, రైతులు నాశనమవుతారని ఆరోపణ
- దేశ ప్రయోజనాలను అమెరికాకు అమ్మేశారంటూ సంచలన వ్యాఖ్యలు
- ఇంధన స్వాతంత్ర్యాన్ని కూడా అమెరికాకు తాకట్టు పెట్టారని ధ్వజం



**పెన్ పవర్ డెస్క్:**లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని, దీని ద్వారా దేశాన్ని, 'భారత మాత'ను అమెరికాకు అమ్మేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను లక్ష్యంగా

- మిగతా2లో

## మహారాష్ట్రలో దేశంలోనే మొట్టమొదటి మ్యూజికల్ రోడ్డు..

- ముంబై కోస్టల్ రోడ్డులోని నారిమన్ ప్రాంతం నుంచి వర్లి వైపు వెళ్లే దారిలో సంగీత స్ట్రిప్‌లు
- ప్రారంభించిన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్
- వాహనదారులకు అలరించనున్న స్లమ్ డాగ్ మిలియనీర్ చిత్రంలోని 'జయహో' పాట

2లో



## ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం.. 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభలోకి వచ్చిన వైసీపీ సభ్యులు
- గవర్నర్ ప్రసంగానికి పదేపదే అడ్డుతగిలిన వైనం
- ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ పట్టుబట్టిన వైసీపీ

2లో



## ఎడిటర్ వ్యూ

# మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు!

ఈసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కొందరిని మెప్పించగా.. మరికొందరిని నిరాశపర్చింది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా పడింది. 1999 తర్వాత మళ్లీ ఆదివారం నిర్వహించిన 'ఫుల్ సెషన్' నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ సుమారు 1500 పాయింట్లు, నిఫ్టీ సుమారు 500 పాయింట్లు పడిపోయింది. అయితే ఈ బడ్జెట్లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌కు సంబంధించి 'ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్' విభాగంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది. ఇది మదుపర్లకు భద్రతగా కొందరు విశ్లేషిస్తుండగా.. మరికొందరు భవిష్యత్తులో 'మార్కెట్'కు ముప్పు తప్పదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా బడ్జెట్‌లో కేంద్రం 'డెరివేటివ్స్ మార్కెట్'కు సంబంధించి పన్నులను భారీగా పెంచింది. స్పెక్యులేషన్‌ను తగ్గించే పేరుతో ఎస్‌టీటీ (సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్) రేట్లను సవరించింది. ఈక్విటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై పన్నును 150 శాతం పెంచింది. మరీ ముఖ్యంగా రిటైల్ ట్రేడర్లు ఎక్కువగా ఆసక్తి చూపించే ఆప్షన్స్ ట్రేడింగ్‌లో.. ప్రీమియం విలువను 50 శాతం పెంచింది. ఫ్యూచర్స్ ఎక్సర్ సైజ్ చేసేటప్పుడు ఉన్న ఎస్టీటీని 20 శాతం పెంచింది. ఈ పన్ను పెంపులను 'సామాన్యుల రక్షణ కవచం'గా కొందరు అభివర్ణిస్తున్నారు.. గతంలో విడుదలైన నివేదికల ప్రకారం.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ విభాగంలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో 90 శాతం మంది నష్టాల పాలవుతున్నారు. స్టాక్ మార్కెట్‌పై పరిజ్ఞానం లేని యువత, వేతన జీవులు.. త్వరగా సంపన్నులవ్వాలనే ఆశతో ఇందులో దిగి ఉన్నది పోగొట్టుకుంటున్నారు. పన్నులు పెంచడం ద్వారా వీరి ప్రవేశాన్ని కఠినతరం చేసినట్లవుతుంది. మరోవైపు స్టాక్ మార్కెట్ అనేది సంపద సృష్టికి వేదిక.. కానీ క్షణాల్లో లాభ నష్టాలను తేల్చే జూదశాలగా కొందరు మార్చేశారు. అధిక పన్నుల వల్ల స్పెక్యులేషన్ ఆధారంగా జరిగే ట్రేడింగ్ తగ్గి.. పెట్టే పెట్టుబడులు స్థిరమైన ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్ల వైపు మళ్లే అవకాశముంది. చిన్న మొత్తాలతో పెద్ద రిస్క్ తీసుకునే ధోరణిని తగ్గించి.. ప్రజల్లో పొదుపు, సురక్షితమైన పెట్టుబడి అలవాట్లను ప్రోత్సహించడానికి ఈ పన్ను పెంపు దోహదపడుతుందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పన్ను పెంపు వల్ల మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ఆందోళనలు సైతం వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ సజావుగా సాగాలంటే కొనుగోలు, అమ్మకం దారుల రద్దీ (లిక్విడిటీ/వాల్యూమ్) ఉండాలి. పన్ను భారం వల్ల ట్రేడర్లు మార్కెట్ నుంచి తప్పుకుంటే ట్రేడింగ్ పరిణామం భారీగా పడిపోతుంది. దీని వల్ల పెద్ద ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకోవాలన్నా, కొనాలన్నా ఇబ్బంది అవు తుంది. ఇది మార్కెట్ పతనానికి దారితీయొచ్చుననే ఆందోళన సైతం ఉన్నది. మ్యూచువల్ ఫండ్స్, బీమా సంస్థలు తమ నష్టాల ను తగ్గించుకోవడానికి ఎఫ్ అండ్ ఓ మార్కెట్‌ను వాడుకుంటాయి. ఇప్పుడు పన్నుల పెంపుతో ఇది ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. పరోక్షంగా ఈ భారం మళ్లీ సామాన్య మదుపర్లపైనే పడుతుంది. చట్టబద్ధమైన పన్నులు భరించలేక ట్రేడర్లు ప్రభుత్వ నియంత్రణ లేని 'డబ్బా ట్రేడింగ్' లేదా విదేశీ యాప్స్ ద్వారా జరిగే ఫారెక్స్, క్రిప్టో ట్రేడింగ్ వైపు మళ్లే ప్రమాదముంది. అంతేకాకుండా స్టాక్ బ్రోకింగ్ సంస్థలు, ట్రేడింగ్ పై ఆధారపడి జీవిస్తున్న ప్రొఫెషనల్ ట్రేడర్ల ఆదాయంపై ఇది కోలుకోలేని దెబ్బవేస్తుంది. ఫిన్ టెక్ రంగంలో ఉద్యోగాల కోతకు సైతం దారితీయొచ్చు. సామాన్యులను ఆర్థిక నష్టాల నుంచి కాపాడాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినా.. దాని కోసం ఎంచు కున్న మార్గం మార్కెట్ సమతుల్యను దెబ్బతీయొద్దు. ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ.. అవసరమైతే భవిష్యత్తులో దిద్దుబాటు చర్యలు చేపడితే బాగుంటుంది.

## వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు.

అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జగన్ పలకరింపు అనంతరం మీడియాతో దువ్వాడ మాట్లాడుతూ... త్వరలోనే జగన్ ను కలుస్తానని, వైసీపీలో అవకాశం ఇవ్వకుంటే, సొంతంగా పోటీ చేసి తన బలం చూపిస్తానని అన్నారు. శాసనమండలిలో తన వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళతానని, ప్రజా సమస్యలను ప్రస్తావిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుల వైపు మాట్లాడతానని అన్నారు.

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి

- మొదటి పేజి తరువాయి

క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

**కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్**

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# సున్నిత రంగాలపై ఎప్పుడూ స్పష్టమైన వైఖరితో ఉన్నామని వెల్లడి

వాణిజ్య ఒప్పందాలలో, సున్నిత రంగాలపై భారతదేశం ఎల్లప్పుడూ స్పష్టమైన వైఖరితో చర్చలు జరిపిందని, అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలోనూ వ్యవసాయం సహా కీలక రంగాల ప్రయోజనాలను కాపాడేలా ముందుకు వెళ్లామని భారత వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వెల్లడించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దేశానికి అత్యంత కీలకమైన రంగాలను దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన వైఖరితోనే వాణిజ్య చర్చలు జరిపినట్లు తెలిపారు. అన్ని ఒప్పందాల విషయంలో ఇలా స్పష్టమైన వైఖరితోనే ఉన్నామని అన్నారు. మన రైతులు, మత్స్యకారులు, పాడిపరిశ్రమ సహా ప్రభావితమవుతాయని భావించిన రంగాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని రక్షించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. భారత్, అమెరికా ఉమ్మడి ప్రకటనను చట్టబద్ధమైన ఒప్పందంగా మార్చడానికి ఇరు దేశాలు పనిచేస్తున్నాయని, మార్చి నెలాఖరు నాటికి దీనిని ఖరారు చేసి సంతకాలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఒప్పందాలలో సున్నితమైన రంగాలకు రక్షణ కల్పించామని, అంతగా సున్నితం కానటువంటి రంగాల విషయంలో మాత్రం మన మార్కెట్‌ను తెరిచేందుకు సుంకాలను ఉపయోగించామని తెలిపారు. కీలకమైన మన ఉత్పత్తులు ఉన్న రంగాల్లో మాత్రం మార్కెట్ ఇవ్వలేమని అమెరికాకు స్పష్టం చేశామని అన్నారు.

# ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం.. 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్నారు. మరోపక్క, శాసనసభకు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి జగన్ చేరుకున్నారు. 'ప్రతిపక్ష హోదా ఇవ్వాలి' అనే ప్లకార్డులను, బ్యానర్లను పట్టుకుని వీరు అసెంబ్లీకి చేరుకున్నారు. వైసీపీ సభ్యులంతా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ వచ్చారు. గేట్ నెంబర్ 4 నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ వీరు సభలోకి వెళ్లారు.

గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో ఆయన ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగిస్తూ వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినదించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే, 11 నిమిషాల వ్యవధిలోనే గవర్నర్ ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసి, సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. సభ నుంచి బయటకు వచ్చిన వెంటనే జగన్ తన కాన్వాయ్ లో తాడేపల్లిలోని నివాసానికి వెళ్లిపోయారు. దీంతో, సభలో జగన్ ఏదైనా మాట్లాడతారేమోనని ఎదురు చూసినవారంతా నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం సభలో గవర్నర్ ప్రసంగం కొనసాగుతోంది.

# గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు.

సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటో, ఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో

ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై, హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.

# మహారాష్ట్రలో దేశంలోనే మొట్టమొదటి మ్యూజికల్ రోడ్డు..

ముంబై కోస్టల్ రోడ్ (ఎంసీఆర్పీ) లోని కొంత భాగం దేశీయ మొట్టమొదటి సంగీత రహదారిగా (మ్యూజికల్ రోడ్డు) మారింది. హంగేరియన్ టెక్నాలజీ సహకారంతో కోస్టల్ రోడ్డులోని నారిమన్ ప్రాంతం నుంచి వర్లి వైపు వెళ్లే క్యారేజ్‌వేపై 700 మీటర్ల మేర పలు సంగీత స్ట్రిప్‌లను ఏర్పాటు చేశారు. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు స్లమ్‌డాగ్ మిలియనీర్ సినిమాలోని 'జయహో' పాటను వినిపించనుంది.

ఈ పాటను దేశానికి అంకితం చేయడానికి, ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి ఈ విధంగా డిజైన్ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ మ్యూజికల్ రోడ్డు ఈ మార్గం గుండా వాహనదారులను అలరిస్తుందని అన్నారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.6.21 కోట్ల వ్యయం అయినట్లు అధికారులు తెలిపారు. ముంబై కోస్టల్ రోడ్డు

కారిడార్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఈ రహదారి దేశంలోనే మొట్టమొదటి మ్యూజికల్ రోడ్డుగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి మ్యూజికల్ రహదారులు హంగేరీ, జపాన్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో మాత్రమే ఉన్నాయని అన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దీనిని ఈరోజు ప్రారంభించారు.

# ఏం చేద్దాం శ్రీనివాస్?

- మొదటి పేజి తరువాయి

ఆయనను చూసిన జగన్ పలకరించారు. ఏం చేద్దాం శ్రీనివాస్? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి ధర్మానతో ఉన్న అంశాలపై మాట్లాడాలని జగన్ ను దువ్వాడ కోరారు. దీంతో, తాడేపల్లిలోని తన నివాసానికి రావాలని జగన్ ఆయనకు చెప్పారు. అక్కడి నుంచి తన కాన్వాయ్ ఎక్కి తాడేపల్లికి బయల్దేరారు. కొన్ని వివాదాల నేపథ్యంలో ఏడు నెలల క్రితం వైసీపీ నుంచి దువ్వాడను బహిష్కరించారు. అప్పటి నుంచి పార్టీతో సంబంధం లేకుండా దువ్వాడ ఉంటున్నారు. శాసనమండలి సమావేశాలకు మాత్రం తప్పకుండా హాజరవుతున్నారు. ఈ క్రమంలో, ఈరోజు అసెంబ్లీని వాకౌట్ చేసి జగన్ వెళ్లిపోతున్న సమయంలో ఆయనకు దువ్వాడ ఎదురయ్యారు. జగన్ పలకరింపు అనంతరం మీడియాతో దువ్వాడ మాట్లాడుతూ... త్వరలోనే జగన్ ను కలుస్తానని, వైసీపీలో అవకాశం ఇవ్వకుంటే, సొంతంగా పోటీ చేసి తన బలం చూపిస్తానని అన్నారు. శాసనమండలిలో తన వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళతానని, ప్రజా సమస్యలను ప్రస్తావిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుల వైపు మాట్లాడతానని అన్నారు.

## ఇకపై స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి..

- మొదటి పేజి తరువాయి

'జనగణమన' వంటి జాతీయ గీతాల కంటే ముందు దీనిని కచ్చితంగా ఆలపించాలని ఈ నిబంధనలలో పేర్కొంది. వందేమాతర గీతం ఆలపించినప్పుడు అందరూ నిలబడాలని పేర్కొంది. అన్ని పురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని ఈ నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా అంతరాయం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. తాజాగా విడుదల చేసిన నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ళ జైలు శిక్ష విధించనున్నట్లు స్పష్టం చేసింది. సినిమా హాల్స్ వంటి ప్రదేశాల్లో కూడా దీనిని తప్పనిసరి చేసింది. ఈ సందర్భాల్లో నిలబడటాన్ని తప్పనిసరి చేయలేదు.

కేంద్ర ప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈ కొత్త నిబంధనలను విడుదల చేసింది. 1937లో తొలగించిన నాలుగు చరణాలతో కలిపి మొత్తం ఆరు చరణాలను పాడాలని కేంద్రం వెల్లడించింది. స్వాతంత్ర పోరాట సమయంలో ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు నాలుగు చరణాలను తొలగించిన కాంగ్రెస్, రెండు చరణాలను స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం రెండు చరణాలతోనే 'వందేమాతరం'ను జాతీయ గేయంగా ప్రకటించింది.

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

- మొదటి పేజి తరువాయి

చేసుకుని విమర్శలు గుప్పించారు.

విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు పన్ను రాయితీలు ఇవ్వడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఆర్థిక మంత్రి నవ్వుతున్నారు, ఆమెకు నవ్వడం అంటే చాలా ఇష్టం. పెద్ద టెక్ కంపెనీలకు 20 ఏళ్ల పాటు పన్ను మినహాయింపు ఇచ్చారు. మన డేటాతో మీరు చేసిందేమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌లలో చేసిన మార్పులు ఏకపక్షంగా అమెరికాకు మేలు చేసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "మొదట్లో మనపై సగటు టారిఫ్ 3 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి పెరిగింది. అంటే ఆరు రెట్లు ఎక్కువ. అమెరికా నుంచి దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146 బిలియన్ డాలర్లకు పెరుగుతాయి. కానీ మనకు వాళ్లు ఎలాంటి హామీ ఇవ్వలేదు. మనం మాత్రం వారికి కట్టుబడి ఉండాలి. వాళ్లపై మన టారిఫ్ 16 శాతం నుంచి సున్నాకి తగ్గింది, మనపై మాత్రం వాళ్ల టారిఫ్ 3 నుంచి 18 శాతానికి పెరిగింది" అని ఆయన గణాంకాలతో వివరించారు. ఈ ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమవుతుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. "అమెరికా బంగ్లాదేశ్‌పై సుంకాన్ని సున్నా శాతానికి తగ్గించింది, కానీ భారత్‌పై 18 శాతం విధిస్తోంది. మన టెక్స్‌టైల్ పరిశ్రమదారులు ఏం చేయాలి? వాళ్ల పోటీదారు బంగ్లాదేశ్. వాళ్లు అమెరికా కాటన్‌ను దిగుమతి చేసుకుంటే సున్నా డ్యూటీ. దీంతో మన టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమైపోతుంది" అని అన్నారు. అంతేకాకుండా, ఈ ఒప్పందం దేశ ఇంధన స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని రాహుల్ ఆరోపించారు. "ఇకపై మనం ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుంది, మన ప్రధానమంత్రి కాదు. వాళ్లు మనల్ని పర్యవేక్షిస్తారు. అమెరికాకు నచ్చని దేశం నుంచి భారత్ చమురు కొంటే, మనపై టారిఫ్‌లతో శిక్ష విధిస్తారు" అని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని, "పేద రైతులను అణచివేయడానికి తలుపులు తెరిచారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శల తీవ్రతను పెంచుతూ, "మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను చెబుతున్నాను. దేశాన్ని అమ్మడానికి మీకు సిగ్గుగా లేదా? మన తల్లి భారత్ మాతను అమ్మేశారు" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి ఒత్తిడితోనే ఈ ఒప్పందానికి అంగీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు లోక్‌సభలో తీవ్ర దుమారం రేపాయి.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు: ఏపీ గవర్నర్ ప్రసంగం...

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025-26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+టాణ్రా) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండేల. లక్ష్మీరెడ్డి -కోరిశపాడు మండలంలో ఆకస్మిక తనిఖీల

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండేల. లక్ష్మీరెడ్డి హెచ్చరించారు. బుధవారం ప్రకాశం జిల్లా, కొరిశపాడు మండలం, మేదరమెట్ల, బొడ్డువానిపాలెం గ్రామాల్లో ఆయన విస్తృత పర్యటన చేశారు. మేదరమెట్ల బీసీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన.. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పిల్లలకు పాలు, రెండు రోజుల నుంచి కోడిగుడ్లు ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా పరిగణించారు. దీనిపై టీచర్ అనురాధను వివరణ కోరగా స్టాక్ రాలేదని సమాధానం ఇచ్చారు. మెనూ అమలుపై సూపర్ వైజర్ అరుణాదేవి సైతం కనీస సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టైమ్ టు టైం స్టాక్ తెప్పించి లబ్ధిదారులకు అందించాల్సిన బాధ్యత మీదేనని, ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడవొద్దని హెచ్చరించారు. అనంతరం మండల పరిధిలోని బొడ్డువానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించిన ఆయన, రుచి చూసి నాణ్యత బాగుందని కితాబిచ్చారు. ప్రతిరోజూ మెనూను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**పాత కోడిగుడ్ల నిల్వలపై ఆగ్రహం**

బొడ్డువానిపాలెం పాఠశాల ప్రాంగణంలో కొనసాగుతున్న రెండు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ సభ్యులకు కోడిగుడ్ల స్టాక్ నిర్వహణలో అవకతవకలు కనిపించాయి. ఒక కేంద్రంలో ఏకంగా 93 కోడిగుడ్లు అదనంగా నిల్వ ఉండగా, మరో కేంద్రంలో జనవరి నెలకు చెందిన 30 కోడిగుడ్లు ఇంకా పంపిణీ చేయకుండా ఉంచడాన్ని గుర్తించారు. ఈ విషయమై సంబంధిత టీచర్లు, సూపర్ వైజర్‌ను ప్రశ్నించగా వారు సరైన సమాధానం చెప్పలేకపోయారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఈ ఇద్దరు టీచర్లతో పాటు, మేదరమెట్ల అంగన్వాడి టీచర్ అనురాధ, అంగన్వాడి సూపర్ వైజర్ అరుణాదేవికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సీడీపీఓ ఎలిజిబెత్ రాణిని ఫుడ్ కమిషన్ సభ్యులు ఆదేశించారు.

**రేషన్ దుకాణంలో ఆకస్మిక తనిఖీ**

కొరిశపాడు మండలం, మేదరమెట్లలోని ఓ రేషన్ దుకాణాన్ని ఫుడ్ కమిషన్ మెంబర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులో రేషన్ బియ్యంతో పాటు వాటర్ బబుల్స్, ఇతర అనవసర వస్తువులు ఉండటాన్ని గమనించి వెంటనే వాటిని తొలగించి, తనకు ఫోటో పంపాలని డీలర్‌ను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగానే షాపు నిర్వహించాలని, పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఫుడ్ కమిషన్ సభ్యుల వెంట డి.ఎస్.ఓ పద్మశ్రీ, సివిల్ సప్లైస్ డి.ఎం వరలక్ష్మి, సమగ్ర శిక్ష జిల్లా బాలిక సంరక్షణ అధికారిణి హేమలత, ఫుడ్ సేఫ్టీ అధికారి మహమ్మద్ షంషీర్ ఖాన్, సీడీపీఓ ఎలిజిబెత్ రాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## మార్కాపురం - ప్రకాశం

# సముద్రపు నాచు సాగు పెంపుపై మాగుంట ప్రశ్న



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 11**

దేశం వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత సముద్రపు నాచు సాగు, పథకాలు, అనుబంధ సదుపాయాల అభివృద్ధి, నిధులు, లబ్దిదారులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నను లేవనెత్తారు. మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖామంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ సమాదానమిస్తూ.. సముద్రపు నాచు సాగుకు భారత దేశం 11,099 కి మీ మేర సామర్థ్యం కలిగివున్నదని తెలిపారు. ఇకార్, సెంట్రల్ ఫిషరీస్, సాల్ట్.. మెరైన్ కెమికల్స్ పరిశోధనా సంస్థలు గుర్తించిన ప్రకారం, 384 ప్రదేశాలలో, 24,707 హెక్టార్లలో నాచు సాగుకు అవకాశం వున్నదని తెలిపారు. దేశంలో ప్రస్తుతం 491 హెక్టార్లలో నాచు సాగు జరిగుచున్నదని తెలిపారు. పి.యం. మత్స్య సంపద యోజన పథకం క్రింద తెప్పల నిర్మాణం, తెరలు, విత్తన బాంకులు, గుడ్ల ఉత్పత్తి కేంద్రాలు, బహుళార్ధ కేంద్రాలు, శిక్షణ, సామర్థ్యం పెంపు, పరిశోధన మొదలగు వాటికి సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 120 మంది, తమిళనాడులో 7,230 మంది, గుజరాత్ లో 378 మంది, లక్షద్వీప్ లో 40 మంది ఈ నాచు సాగులో వున్నారని తెలిపారు. గత ఇదు సంవత్సరాలలో సముద్రపు నాచు సాగు ప్రాజెక్టులకు రూ. 198 కోట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తమిళనాడులో ఏర్పాటయిన బహుళార్ధ సముద్రపు నాచు సాగు పార్కు నాచుతో ఆహారం, పోషక విలువలు, ఔషద సంబందిత, సౌదర్య సాధనాల, వ్యవసాయ వినియోగం మొదలగు వాటికి సంబంధించి అన్ని విషయాలు చూస్తుందని తెలిపారు. వినియోగం, డిమాండు, దేశీయ వినియోగం పెంపు, ప్రోత్సాహం, ఆర్థిక వృద్ధి, సాగు అవగాహనకు విషయాలు కేంద్ర మత్య శాఖ చూస్తుండగా, పరిశోధన వృద్ధి, సాంకేతిక వ్యాప్తి, నైపుణ్యాభివృద్ధి చర్యలను లక్షద్వీప్ లోని ప్రాంతీయ కేంద్రం చూస్తున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# ప్రకాశం జిల్లా అభివృద్ధికి మంత్రి గొట్టిపాటి 'రైల్వే' వ్యూహం

- పట్టాలెక్కనున్న సరికొత్త రూట్ పిడుగురాళ్ల
- రామాయపట్నం రైల్వే లైను. మంత్రి 'గొట్టిపాటి' గట్టి ప్రయత్నం
- దర్శి, అద్దంకి, ఒంగోలు మీదుగా మార్గం వెళ్లేలా ప్రత్యేక చొరవ
- కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎంపీల వినతి పత్రం






**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** పిడుగురాళ్ల నుంచి రామాయపట్నం వరకు ప్రతిపాదిత నూతన రైల్వే లైను నిర్మాణంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ కీలక చొరవ తీసుకున్నారు. పల్నాడు, ప్రకాశం జిల్లాల గుండా సాగే ఈ మార్గాన్ని దర్శి, అద్దంకి, ఒంగోలు మీదుగా నిర్మించేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆయన గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల ఎంపీల ద్వారా కేంద్ర రైల్వే శాఖకు విజ్ఞప్తి చేయించారు.

**పరిశ్రమలకు, ప్రయాణికులకు రవాణా ఊతం**

నూతనంగా నిర్మించే రైల్వే లైన్‌ను దర్శి, అద్దంకి, ఒంగోలు మీదుగా నిర్మించడం వల్ల ఈ ప్రాంతంలో విస్తరించి ఉన్న గ్రానైట్ పరిశ్రమలకు రవాణా పరంగా మరింత ఊతం లభిస్తుందని మంత్రి గొట్టిపాటి అభిప్రాయపడ్డారు. పల్నాడు, ప్రకాశం రెండు జిల్లాల వాసులకు కనెక్టివిటీ పెరిగి రైలు ప్రయాణం మరింత సులభతరంగా, ఉపయుక్తంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల స్థానికంగా వాణిజ్య, వ్యాపార లావాదేవీలు కూడా గణనీయంగా అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నారు.

**కేంద్ర మంత్రికి ఎంపీలు మాగుంట, లావు వినతి**

రాష్ట్ర మంత్రి గొట్టిపాటి. రవికుమార్ సూచనల మేరకు.. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు బుధవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. అద్దంకి మీదుగా పిడుగురాళ్ల, రామాయపట్నం పోర్టుకు నూతన రైల్వే లైనును మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర మంత్రికి వారు సంయుక్తంగా వినతి పత్రం

# టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి యూనిట్‌ను పునరుద్ధరించండి

-కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఎంపీ వేమిరెడ్డి వినతి -ఎన్సిసి యూనిట్ ద్వారా విద్యార్థుల కెరీర్ అవకాశాలు

-అదనపు నైపుణ్యాలను అందించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుంది

-సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, పునరుద్ధరణ చర్యలు తీసుకుంటామని వెల్లడి



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 11**

పట్టణంలో ఉన్న ప్రతిష్టాత్మక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గతంలో ఉన్న ఎన్‌సీసీ(నేషనల్ క్యాడెట్ కార్ప్స్) ను తిరిగి పునరుద్ధరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి ఎన్‌సీసీ పునరుద్ధరణపై వినతి పత్రం అందజేశారు. జనవరి 31, 2026న మియావాకీ ఫారెస్ట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా కందుకూరులోని టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కి కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది కాలేజీలో ఎన్‌సీసీ పునరుద్ధరించేలా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వెంటనే స్పందించిన ఆయన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఎన్‌సీసీపై పూర్తి వివరాలు అందించారు. ఏర్పాటుపై కలిగే ప్రయోజనాలు వివరించారు.ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ అయిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యువత అభివృద్ధికి మూలస్తంభంగా పనిచేస్తోందని, యువతలో ఐక్యత, క్రమశిక్షణ, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 1948లో ఎన్సిసి ప్రారంభమవగా.. సరిగ్గా 8 సంవత్సరాల తర్వాత అంటే 1964లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కందుకూరులోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి యూనిట్ ఏర్పడిందని తెలిపారు. 1964 నుండి విజయవంతంగా నడుస్తున్న ఎన్‌సీసీ విభాగం నుంచి చాలా మంది ఎన్సిసి క్యాడెట్లు భారత సైన్యం, పోలీసు వంటి వాటిలో చేరి సేవ చేస్తున్నారన్నారు. అయితే కళాశాల పరిపాలనలో కొంత లోపం కారణంగా శాశ్వత అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ (ఏఎన్ఓ) అందుబాటులో లేకపోవడంతో 2023లో టీఆర్ఆర్ కళాశాల నుండి ఎన్సిసి యూనిట్‌ను ఉపసంహరించారని వెల్లడించారు. ఎన్సిసి యూనిట్ మూసివేయడం వల్ల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడిందని, శిక్షణ పొందాలనుకునే క్యాడెట్‌లకు దూరమైందన్నారు. ప్రస్తుతం కళాశాలలో సాధారణ అసోసియేట్ ఎన్సిసి అధికారి ఉన్నారని, మళ్లీ ఎన్‌సీసీ యూనిట్‌ను ఏర్పాటు చేయగలిగితే నేవీ శిక్షణతో పాటు తీరప్రాంత విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఎన్సిసి శిక్షణ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి యూనిట్‌ను పునరుద్ధరించేలా సంబంధిత అధికారులకు సూచించాలని కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎంపీ విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకుంటామని, శిక్షణ, మార్గదర్శకత్వం అవకాశాలను పొందేలా చూస్తామన్నారు.

# శైవక్షేత్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు
- భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈనెల 15 న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలియచేసారు. ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ల సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులు మరియు ప్రజలకు ఎటువంటి భద్రతా లేదా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళిక రూపొందించి, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శనార్థం వస్తారు కావున తొక్కిసలాటకు గాని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, అసాంఘిక శక్తులకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ--ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంకేతికతను పూర్తిగా వినియోగించుకుంటూ డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులు పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ రోజున ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.

పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## పాకల బీచ్ ఫెస్టివల్ ..

# చరిత్రలో నిలవాలి

- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

చరిత్రలో నిలిచిపోయేలా ఈనెల 14, 15 తేదీల్లో పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో బుధవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. వివిధ శాఖలకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించినందున ఆయా అధికారులు ఉదయమే పాకల బీచ్ వద్దకు వెళ్లి తమకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి వచ్చారు. అనంతరం శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను వారు ఈ సమావేశంలో కలెక్టర్ కు వివరించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, బీచ్ ఫెస్టివల్ నిర్వహణ నోడల్ అధికారి అయిన జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా నేషనల్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో
# స్మార్ట్ జెన్ విద్యార్థుల జయభేరి



**సింగరాయకొండ పెన్ పవర్, ఫిబ్రవరి 11**

విజయవాడ యంగ్ మాంగ్స్ కుంపు వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన నిర్వహించిన ఆల్ ఇండియా నేషనల్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సింగరాయకొండకు చెందిన స్మార్ట్ జెన్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.కట్టా విభాగంలో వి. జోష్విక్ రవి(2వ తరగతి) ద్వితీయ స్థానాన్ని, కె.దీపక్ గౌడ (2వ తరగతి) తృతీయ స్థానాన్ని సాధించారు. అదే విధంగా స్పేరింగ్ విభాగంలో కె. దీపక్ గౌడ ద్వితీయ స్థానాన్ని సాధించడమైనది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి మాట్లాడుతూ, ఆల్ ఇండియా నేషనల్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో సింగరాయకొండ స్మార్ట్ జెన్ స్కూల్ విద్యార్థులు సాధించిన జాతీయ స్థాయి విజయాలు ప్రశంసనీయం. కఠిన సాధన, అచంచలమైన క్రమశిక్షణ, అద్భుత ప్రతిభతో దేశ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ విజయం స్మార్ట్ జెన్ విద్యార్థుల సామర్థ్యానికి ప్రతీక. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జయభేరి మోగించాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్లో ఉచితంగా ఆహారం





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 11**

బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల డైరెక్టర్ బెజవాడ నరేంద్ర బాబు కుమారుడు బెజవాడ వెంకట సాయి ధీమంత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రోజు మధ్యాహ్నం స్థానిక కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ లో పేదలకి ఉచితంగా ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో అన్నా క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండల రావు, బెజవాడ నరేంద్ర బాబు,జి.బాల భాస్కరరావు, ఇంటూరి మహేంద్ర, చిరుమామిళ్ల రాజు, శబరినాథ్, ఉప్పుటూరి సుబ్బయ్య, కొత్తపల్లి సురేష్, తదితరులు పాల్గొని అన్న సేవ కార్యక్రమం నిర్వహించారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి

### వ్యవసాయాధికారి మధుబాబు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతు రైతుసేవా కేంద్రాలలోని వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు ద్వారా రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి మధుబాబు అన్నారు మండలంలోని పెద్దగోగులపల్లి , రామాపురం గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. గ్రామాలలో సాగు చేసిన వరి మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించి సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పి.మధుబాబు మాట్లాడుతూ వరి పంటలో ఆకు చుట్టు పురుగు నివారణ యాజమాన్య పద్ధతులు గురించి,మొక్కజొన్న పంటలో యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు, పంట వేసిన రైతులు రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులను సంప్రదించి పంట నమోదు చేపించుకోవలెనని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి. హరీష్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# 'చినకాశీ'లో మహా శివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

## అధికారుల సమీక్షా సమావేశంలో తహశీల్దార్, సీ.ఐల ఆదేశాలు
## ఘనంగా శివరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ





**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**

మహా శివరాత్రి ఉత్సవాలకు 'చినకాశీ'గా దేదీప్యమానంగా వెలుగొందుతున్న అద్దంకి మండలం, మణికేశ్వరం సన్నద్ధమవుతోంది. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి పవిత్ర దర్శనార్థం తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. శివరాత్రి ఏర్పాట్లపై బుధవారం మణికేశ్వరంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్ శ్రీ చరణ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారాజు మాట్లాడుతూ.. శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తుల రద్దీ అనూహ్యంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులు ఇబ్బంది పడకుండా పటిష్టమైన క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో వేచి ఉండే భక్తులందరికీ నిరంతరాయంగా తాగునీరు అందేలా చూడటంతో పాటు, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పటిష్ట భద్రత.. వైద్య సేవలు సన్నద్ధం**

భద్రతా పరంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా భారీ బందోబస్తు, పటిష్టమైన పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సీ.ఐ సుబ్బారాజు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్ శాఖాధికారులకు సూచించారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు తక్షణమే చికిత్స అందించేందుకు వీలుగా వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

**శివరాత్రి కరపత్రాల ఆవిష్కరణ**

మహా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను తహశీల్దార్ శ్రీ చరణ్, సీ.ఐ సుబ్బారాజు, ఇతర అధికారులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వాసు, గ్రామ టీడీపీ నాయకులు షేక్. కరిముల్లా, ఆదినారాయణ, అంజయ్య, బలరామిరెడ్డి, పాంటింగ్, సిద్దయ్య, మౌలాలిలతో పాటు వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**సిఐటియు ఇచ్చిన పిలుపుమేరకు కార్మికులు ఈ నెల 12న దేశవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు.**

**సమ్మె కారణంగా మూతపడిన కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు.**

**సహకరించాలని ఖాతాదారులకు బ్యాంకు మేనేజర్ అన్వేష్ కుమార్ విజ్ఞప్తి.**






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

సిఐటియు ఇచ్చిన పిలుపుమేరకు కార్మిక సంఘాలు ఈనెల 12వ తేదీన జరపతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు కూడా తమ సంఘీభావం ప్రకటించి సమ్మెలో పాల్గొంటున్నారు .ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులు ఈనెల 12వ తేదీన మూతపడనున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు, కార్యక్రమాలకు వ్యతిరేకంగా సిఐటియు ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. సిఐటియు చేస్తున్న న్యాయమైన డిమాండ్లలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు కూడా ఉన్నాయి. బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు పని దినాలు కల్పించాలని, గ్రామీణ బ్యాంకు ఉద్యోగులకు పదోన్నతులను ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులతో సమానంగా వర్తింపచేయాలని, గ్రామీణ బ్యాంకులలో ఉన్న ఉద్యోగుల ఖాళీలను వెంటనే భర్తీ చేసి ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై పడుతున్న పని భారాన్ని ,మానసిక ఒత్తిడిని తగ్గించాలని, గ్రామీణ బ్యాంకులలో దశాబ్దాల కాలంగా సేవలు అందిస్తూ బ్యాంకుల అభివృద్ధిలో కీలక భాగస్వాములైన తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తదితర న్యాయమైన కోరికల సాధనకు బ్యాంకు ఉద్యోగులు దీర్ఘకాలంగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని బ్యాంకు ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ ,ఈ నెల 12వ తేదీన గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నాయని, అందులో భాగంగా కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొంటున్నందువల్ల ఈనెల 12వ తేదీ గురువారం తమ బ్యాంకు పని చేయదని కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అన్వేష్ కుమార్ తెలిపారు. తమ సమ్మె కారణంగా, తమ బ్యాంకు ఖాతాదారులకు, డిపాజిట్ దారులకు, బ్యాంకు శ్రేయోభిలాషులకు కలుగుతున్న అసౌకర్యాకి చింతిస్తున్నామని, కావున తమ సమస్యలను హృదయంతో అర్థం చేసుకొని సహకరించాలని అన్వేష్ కుమార్ కోరారు.

# యూ.టీ.ఎఫ్ ప్రాంతీయ మండలాల సమావేశం



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

గిద్దలూరు యూ.టీ.ఎఫ్ ప్రాంతీయ మండలాల సమావేశాన్ని గిద్దలూరు డివిజన్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా గౌరవాధ్యక్షులు ఐ.వి.రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఖాజా రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి ఓ.వీ. వీరారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ పి. రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి వి.మాధవి దేవి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవులరాజు,రాచర్ల, కామరోలు, గిద్దలూరు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రఘురాం, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, గిద్దలూరు మండల గౌరవ అధ్యక్షులు ఈ. రమణారెడ్డి ,సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, రంగారెడ్డి,జయచంద్రారెడ్డి, మండల కమిటీ బాధ్యులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు ఖాజా మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తమ పరిధిలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ నియామకం, 29 శాతం ఐ.ఆర్ ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని తీర్మానించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఊరి బడిని కాపాడుకుందాం అనే కార్యక్రమం ప్రతి ఉపాధ్యాయుడు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ పరిధిలోని పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. జిల్లా నాయకత్వం ఊరి బడిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం ఊరు బడిని కాపాడుకుందాం అనే గోడ పత్రిక ఆవిష్కరించారు.

# పబ్లిక్ పరీక్షలలో ఒత్తిడికి గురికాకూడదు

### ఎంఈఓ రాజాల కొండారెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా మంచి ప్రతిభను కనబరచాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు మండల కేంద్రంలోని కెజిబివి విద్యాలయంలో బుధవారం పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థినీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు సదుపాయాలు ఉంటాయని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు 100 రోజుల విద్యా ప్రణాళిక వల్ల ఈ ఏడాది మంచి ఫలితాలు తప్పక వస్తాయని అన్నారు 10 వ తరగతి పరీక్షల నిర్వహణకు సిబ్బంది నియమకం కూడా జరుగుతుందన్నారు ప్రభుత్వం సరఫరా చేసిన మెటీరియల్ చక్కగా ప్రిపేర్ అయితే మంచి మార్కులు సాధించడం చాలా సులువు అన్నారు బాలిక విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఎంఈఓ కొండారెడ్డి వెంట ప్రిన్సిపాల్ షేక్ రేష్మ బోధన సిబ్బంది ఉన్నారు 10వ తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న తీరును అలాగే ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు జరుగుతున్న ఎఫ్ఏ 4 పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

# మన ఊరి బడిని కాపాడుకుందాం

### అల్లినగరం హైస్కూల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ.



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మనబడిని కాపాడుకుందాం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ అధ్యక్షత వహించగా, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆ పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ మొర్రి పిచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ, మన ఊరి బడిలో మన విద్యార్థులు చేర్చుకొని పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన, అనుభవం గల ఉపాధ్యాయులు పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నారని, అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం , పాఠ్య పుస్తకాలు తదితర వస్తు సామాగ్రి తో పాటు తల్లికి వందనం పథకం అమలు జరుగుతున్నదని ఆయన చెప్పారు .కావున తల్లిదండ్రులు వారి చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు యుటిఎఫ్ సభ్యులు జనార్దన్ రాజు ,హరి కుమార చౌదరి, శివరాం, చంద్రమోహన్ ,కృష్ణమూర్తి, శ్రీనివాసులు ,ఆదిలక్ష్మి, బోధనేతర సిబ్బంది పకీరయ్య, అశ్విని దేవి తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ, పురుషులు సమానులే.. వివక్షకు తావులేదు

### బల్లికురవలో జెండర్ సమానత్వం పై అవగాహన సదస్సు



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**

సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఇద్దరినీ సమాన దృష్టితో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం బల్లికురవ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ, హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు, జెండర్ పాయింట్ పర్సన్స్, వీఓఏలకు జెండర్ సమానత్వం, కార్యకలాపాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

**సామాజిక రుగ్మతలపై విస్తృత చర్చ..:** ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన సమస్యలు, సామాజిక రుగ్మతలపై సదస్సులో లోతుగా చర్చించారు. ప్రధానంగా స్త్రీల హత్యలు, వెట్టి చాకిరి, ఇంటి పనుల భారం వల్ల బాలికలను పాఠశాలలకు దూరం చేయడం, బాల్య వివాహాలు వంటి దురాచారాలను నిర్మూలించే దిశగా అవగాహన కల్పించారు. అలాగే మహిళల ఆరోగ్యం పట్ల సమాజంలో ఉన్న నిర్లక్ష్యం, సమాన పనికి తక్కువ వేతనం ఇవ్వడం, స్త్రీల పై మోపుతున్న అధిక పని భారం, ఆడపిల్ల పుట్టిందనే నెపంతో వేధించడం, బహు భార్యత్వం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఒంటరి మహిళలు మరియు విధవరాళ్ల పట్ల చూపుతున్న వివక్షను రూపుమాపాలని, తాగుబోతు భర్తలతో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వరకట్న వేధింపులు తదితర అంశాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉంటూ తమ హక్కుల గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో వెలుగు ఏపీఎం తుమాటి. రాజారావు, సీసీలు పేరయ్య, ప్రమీల, డేవిడ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, అకౌంటెంట్ నాగమల్లేశ్వరి, ఫార్మర్ మిత్ర అంజయ్య, అకౌంటెంట్ అంకిత, వినయ్, ఎఫ్‌పీవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్స్ యూనియన్‌కి గుర్తింపు కార్డుల బహుకరణ







**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మండల కేంద్రంలోని మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ యొక్క మంత్లీ మీటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య కాలనీ లోని చర్చ్ ఆఫ్ ప్రేయర్ నందు ఘనముగా దేవునికి మహిమకరముగ జరిగింది. ఈ సహవాస కూడికకు మార్కాపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ నందిగశీ ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిము ముఖ్య అతిథిగా విచ్చేసి పాస్టర్స్ ను ఉద్దేశించి సేవకులు నిబద్ధత, క్రమశిక్షణ, అంకిత భావం తప్పక కలిగివుండాలి అని బోధించడం జరిగింది. ఈ సందర్భంగా క్రైస్ట్ చర్చ్ సంఘ కాపరి అగస్టిన్ మాట్లాడుతూ సేవకుడు ఐక్యత కలిగిఉంటే సమాజానికి దేవుని వలన ఎంతో మేలు చేయగలము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సన్నెపోగు సుందర్ రాజు గారు,యర్రగొండపాలెం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య ,మార్కాపురం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ పులుకూరి ఆంద్రూస్ , సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ను ఉద్దేశించి గ్రీటింగ్స్ తెలియజేసి అసోసియేషన్ లోని 40 మంది సేవకులకు గుర్తింపు కార్డులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దోర్నాల మండల వైయస్సార్ కాంగ్రెస్ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి మాట్లాడుతూ పాస్టర్స్ అందరూ ప్రజలకు మంచి సేవ చేస్తూ ప్రేమానురాగాలు కలిగి జీవించాలని తెలియజేసి అసోసియేషన్ యొక్క గుర్తింపు కార్డులను ఆవిష్కరించి కొంతమంది సేవకులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం,వైస్ ప్రెసిడెంట్ చాట్ల ఇర్మియా, యూనియన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ , జాయింట్ సెక్రటరీ బరిగల ప్రసాద రావు , ట్రెజరర్ రెవరెండ్ ఎలకపాటి రాజ్ ప్రసన్న ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చాట్ల రాజు , అడ్వైజర్ బేతం యోహాన్ మరియు అసోసియేషన్ పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ పాల్గొనడం జరిగింది.

# దీన్ దయాళ్ వర్ధంతి నిర్వహించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి వి నారాయణ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, వర్రా భూపాల్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ అపార దేశ భక్తి కలిగిన సంఘ సంస్కర్త, కుటుంబం సమాజము ముఖ్యము అని తెలియ చేసిన సంఘ సంస్కర్త, దేశ వ్యాప్తంఘా 15 సంవత్సరాలు పర్యటించి భారతీయ జన సంఘ్ ను మహా వృక్షం గా నిర్మించిన కార్య శీలియని, ఆయన ఆశయాలు మనకు ఆదర్శం అన్నారు.

# వెట్టి చాకిరి నిర్మూలనకు 50 ఏళ్లు..

## స్వేచ్ఛా జీవనానికి స్వర్గయుగం

### డీబీఆర్సీ ఆధ్వర్యంలో ఘనంగా కరపత్రాల ఆవిష్కరణ




**అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**

ఒకప్పుడు పేదలు, దళితులు, బలహీన వర్గాలు అనుభవించిన బలవంతపు శ్రమ, వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అద్దంకి మండల తహసీల్దార్ జి. శ్రీచరణ్ పేర్కొన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమలులోకి వచ్చి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం అద్దంకి తహసీల్దార్ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డీబీఆర్సీ జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీచరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ చట్టం అమలు వల్ల ఎన్నో అభాగ్య కుటుంబాలు చీకటి బతుకుల నుంచి బయటపడి, స్వేచ్ఛగా జీవించే హక్కును పొందాయని, వారి పాలిట ఇది స్వర్గయుగమని స్పష్టం చేశారు.

**సామాజిక సమానత్వంలో చట్టానిదే కీలకపాత్ర**

సమాజంలో సామాజిక సమానత్వం సాధించడంలో, మానవ హక్కుల పరిరక్షణలో వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అత్యంత కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ బడుగు, బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేయాలని మండల డిప్యూటీ తహసీల్దార్ పి. సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లేబర్ లైన్ ప్రతినిధి ఏ. కిరణ్ కుమార్, రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఈ. మస్తాన్ రావు, ఏఎస్ఓ ఆర్. అమర్నాథ్, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

## కొరిశపాడు ఎంపీడీవో రాజ్యలక్ష్మి



**అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11**

గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కొరిశపాడు ఎంపీడీవో రాజ్యలక్ష్మి సూచించారు. బుధవారం కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో పారిశుధ్యం, చెత్త సేకరణ, ఐవీఆర్ఎస్ కాల్స్ విధానంపై గ్రామస్తులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు, సచివాలయ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ ఇంటింటికీ వచ్చి చెత్తను సేకరించే సమయంలో, ప్రజలు తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి డస్ట్‌బిన్‌లలో ఇవ్వాలని ఎంపీడీవో కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, ఇళ్ల చుట్టుపక్కల మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వీధుల్లో, కాలువల్లో చెత్తను వేయడం వల్ల దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, పారిశుధ్య నిర్వహణలో పౌరులదే ప్రధాన పాత్ర అని ఆమె వివరించారు. పంచాయతీల్లో పారిశుధ్య సేవలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని నేరుగా ప్రజల నుంచే తెలుసుకునేందుకు ప్రభుత్వం ఐవీఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తోందని ఎంపీడీవో రాజ్యలక్ష్మి ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్త సేకరణపై ఫీడ్ బ్యాక్ తెలుసుకోవడానికి ప్రజల మొబైల్ ఫోన్లకు వచ్చే ఆటోమేటెడ్ కాల్స్‌కు స్పందించి, వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని కోరారు. ఫోన్ వచ్చినప్పుడు తగిన ఆప్షన్లు ఎంచుకోవడం ద్వారా పారిశుధ్య నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ ఐవీఆర్ఎస్ వ్యవస్థపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రబి సీజన్లో రైతులు పంటలు నమోదు చేయించుకోవాలి

## వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి




**త్రిపురాంతకం ఫిబ్రవరి 11 పెన్ పవర్**

త్రిపురాంతకం మండలం గణపవరం మరియు ఎండురివారి పాలెం గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20 వ తారీకు పంట నమోదు కు చివరి తేదీ అని తెలిపారు కావున రైతులు అందరు రబీ సీజన్ లో పంటనమోదు చేయించుకోవాలి ని తెలిపారు ఈ సారి రైతులే ఏపీ. ఏఐ.ఎం.ఎస్ 2.0 యాప్ ను ప్లే స్టోర్ నందు డౌన్లోడ్ చేసుకొని రైతు లాగిన్ లో లాగిన్ అయ్యి రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు మరియు రైతులందరు కూడా రైతు ఐడి, (భూ ఆధార్ ) తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు.సంక్షేమ పథకాల జీవనాడి -రైతు ఐడి, అని తెలియచేసారు, అదే విధంగా గ్రామంలోని పత్తి, మినుము పంటలను సందర్శించి, పంటలోని తెగుళ్లు, పురుగులు వాటి ప్రభావం పై ఎటువంటి చర్యలు, జాగర్తలు తీసుకోవాలో రైతులకు తెలియచేసారు.అదే విధముగా పత్తిలో రసం పీల్చు పురుగులు, తెల్ల దోమ, పెను బంకా మరియు పచదోమ పురుగులుఉధృతి కనిపించంచటం జరిగింది, రసం పిలుచు పురుగు నివారణకు కాన్ఫిడర్, ఫ్లైడ్ లేదా ఉలాల మందులను పిచికారి చేసుకోవాలని అని సూచించరు. ఈ కార్యక్రమం లో రైతులు, గ్రామం పెద్దలు అదేవిధంగా గ్రామ వ్యవసాయం సహాయకులు చిన్న మస్తాన్ నాయక్,వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

## దాత చినగానిపల్లె మాజీ సర్పంచ్ మాగులూరి లక్ష్మయ్య






**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

రాచర్ల మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ మేరి మంజుల అధ్యక్షతన పదవతరగతి చదువుతున్న 71ముది పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు ఈ స్టడి మెటీరియల్స్ సహాయం చేసిన దాత చినగానిపల్లె మాజీ సర్పంచ్ మాగులూరి లక్ష్మయ్య మనవడు మాగులూరి శ్రీకాంత్ ఈ స్టడీ మెటీరియల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరి మంజుల చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మేరి మంజుల మాట్లాడుతూ చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో మా పాఠశాలలో 71మంది పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం అభినందనీయం అని సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ ను అభినందించారు ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 400మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు 400మంది పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాం అన్నారు విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు.

# వైఎస్సార్‌సీపీ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన దద్దాల.





**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 11**

క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డు లో గల వృద్ధాశ్రయం వెనుక ఉన్న గ్రౌండ్ లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ను పార్టీ నాయకులతో కలిసి కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి అందరిని అలరించారు. అనంతరం ఇరు జట్లు ఆటగాళ్లతో కరచాలనం చేసి ఆల్ ది బెస్ట్ తెలిపారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, చింతకుంట్ల సాల్మన్ రాజు, ఓకే రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి , యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, రాచపూడి మాణిక్యరావు, తమ్మనేని సుజాత, షేక్ ఖాజా మొహిద్దీన్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, ముల్లంగి శ్రీహరి రెడ్డి, రామనబోయిన శ్రీనివాసులు, అయిమెల్ల నాగమణి,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి,పలుకూరి భాస్కర్,దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,షేక్ రెహమాన్, మల్లెల వెలుగొండయ్య, మల్లెల నాగేందర్ రెడ్డి, షేక్ కరిముల్లా, షేక్ నాగూర్ వలి, షేక్ సన్నీ,షేక్ నంబర్ షరీఫ్, వంకదారి రాజా ,పైడాల మోహన్ రెడ్డి, షేక్ షబ్బీర్, బక్క భాగ్యరాజ్, షేక్ షకీల, వేముల రేష్మ, సుస్మిత, షేక్ నాయిబ్ రసూల్, బద్దల సురేంద్ర బక్క దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలి

### ఆలయాల వద్ద విద్యుత్ అంతరాయాలకు తావుండకూడదు

### డిస్కంల సీఎండీలకు రాష్ట్ర ఇంధన శాఖ

### మంత్రి గొట్టిపాటి ఆదేశాలు

**అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**



మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన శివాలయాలు, ఇతర దేవాలయాలు, వాటి పరిసర ప్రాంతాల్లో ఎక్కడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవి కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన విద్యుత్ డిస్కమ్‌ల సీఎండీలు ఎల్. శివశంకర్, ఐ. పృథ్వీ తేజ్, పి. పుల్లారెడ్డిలతో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాత్రి పండుగకు విద్యుత్ సరఫరా సన్నద్ధతపై ఆయన సమగ్రంగా సమీక్షించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనం కోసం ఆలయాలకు తరలివచ్చే అవకాశం ఉన్నందున నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత ఆవశ్యకమని మంత్రి స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం, ఆలయాల్లో ధార్మిక కార్యక్రమాలు ఎలాంటి ఆటంకం లేకుండా సాగేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పండుగ సమయంలో విద్యుత్ ఆటంకాలు లేకుండా చూడాలని, ఒకవేళ అత్యవసర పరిస్థితులు ఎదురైతే తక్షణమే ప్రత్యామ్నాయ విద్యుత్‌ను అందించేలా ఏర్పాట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**ముందస్తు తనిఖీలు పూర్తి చేయాలి..:** విద్యుత్ సరఫరాలో అనుకోని ఆటంకాలు, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పంపిణీ లైన్లపై ముందస్తు తనిఖీలు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా 24 గంటలు మెయింటెనెన్స్ బృందాలు క్షేత్రస్థాయిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఫీల్డ్ స్థాయి అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. శివరాత్రి వేళ భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకునేలా చూడటం ప్రాధాన్యతా అంశమని, ప్రతి డిస్కమ్ ఈ మేరకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి.రవికుమార్ దిశానిర్దేశం చేశారు.

# మహాశివరాత్రి సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మండలంలోని చెన్నిపాడు పంచాయతీ పరిధిలో సంగమేశ్వరం పుణ్యక్షేత్రంలో సందర్శించు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశముతో ఈరోజు పొన్నలూరు మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ యు.పుల్లారావు కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్ ( సిఐ) జి సోమ శేఖర్ సర్,ఎండోమెంట్ ఆఫీసర్ వీరయ్య చౌదరి ఎంపీడీవో డాక్టర్ పి. సుజాత సమక్షములో మండల స్థాయిఅధికారులతో అందరితో కోఆర్డినేషన్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఈవో వీరయ్య చౌదరి మాట్లాడుతూ సంగమేశ్వరం పుణ్యక్షేత్రంలో మహా శివరాత్రి సందర్భముగా ఇప్పటివరకు చెట్లు తొలగించి శానిటేషన్ కార్యక్రమం చేస్తున్నామని ,వసతులు ఏర్పాటు చేస్తున్నామని,భక్తుల క్యూ లైన్ లోనే వచ్చే విధంగా భార్గెట్లు కడుతున్నామని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూస్తామని వివరించారు.గత సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా దాదాపుగా 8000 మంది భక్తులు హాజరైనారని, ఉదయము 4 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులు ఉంటారని ఉదయం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కనుక జాగ్రత్తగా పాటించాలని తెలిపారు.ఏ.ఈ ఎలెక్ట్రికల్ వీరాంజనేయులు మాట్లాడుతూ కరెంట్ కి సంబందించి షాపులకి కనక్షను ఇచ్చే టైములో జాగ్రత్తలు పాటిస్తామని ,ఎక్కడైనా కరంటు వైర్లు దగ్గరగా కనిపించిన వేలాడుతూ కనిపించిన సమాచారము ఇవ్వాలని వి.ఆర్.ఒ.,వి.ఆర్.ఏ పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ఎంపిడిఓ డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ లకు డ్యూటీలు వేస్తామని శానిటేషన్ కార్యక్రమాలు,నీటి వసతులు అన్ని చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగినది.మెడికల్ ఆఫీసర్ రవి కిరణ్ మెడికల్ క్యాంపుకు సంబంధించి డ్యూటీలు వేసామని మెడికల్ సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి , ఏఎన్ఎం, ఆశాలతో మెడికల్ క్యాంపులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తహశీల్దార్ యు.పుల్లారావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ ,పంచాయతీరాజ్ శాఖ, మెడికల్ సిబ్బంది ఇతర శాఖలు అందరూ కలిసి సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో దర్శించుకునే విధంగా అందరూ కలిసి ఏర్పాట్లు చేయాలని సూచించడం జరిగినది . సంగమేశ్వరం దగ్గర లోతట్టు ప్రాంత నందు పారే పాలేటి వాగులో గుంతలు ఉన్నాయని ,అక్కడ జాగ్రత్తగా డ్యూటీలు వేసిన వారు విధులు సక్రమంగా పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. కొండేపి సి ఐ జి. సోమశేఖర్ మాట్లాడుతూ అన్నిటికి సంబంధించి క్యూ టీం, మెడికల్ టీం ,వెహికల్ పార్కింగ్ ,బందోబస్త్ టీంలు అందరు కూడా సక్రమంగా చేయాలని వాళ్ళకి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని సూచించడం జరిగినది. క్యూ లైన్ లో భక్తుల తోటి ఎలాంటి వాదనలు పెట్టుకోకుండా సామరస్యంగా జాగ్రత్తగా పంపించాలని, రద్దీ అనేది లేకుండా చేయాలని క్యూ మేనేజ్మెంట్ వాళ్లకి సూచించడం జరిగినది. పారె వాగులు దగ్గర భద్రతాచర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. అలాగే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని క్యూలైన్ సక్రమముగా ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతి ,మరుగుదొడ్లు ,విద్యుత్ పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను సమర్ధవంతంగా కల్పించాలని సూచించడం జరిగినది. ట్రాఫిక్ నియంత్రణ వాహనాల పార్కింగుకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. నీటి వసతులు దగ్గర భోజనాలు దగ్గర ఎలాంటి రద్దీ లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల ప్రజాప్రతినిధులు కర్ణ కోటిరెడ్డి ఏపీ ఎం శ్రీనివాస్ రావు ఏపీవో సుధాకర్ చెన్నిపాడు పిఎస్ రమణమ్మ షేక్ కాజా రఫీ పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, విలేజ రెవెన్యూ అధికారులు , విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ లు, మహిళా పోలీసులు ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మోటార్ సైకిళ్ళ దొంగలు అరెస్ట్

## నాలుగు లక్షలు విలువచేసే నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 11**

ఉమ్మడి ప్రకాశం, గుంటూరు పరిధిలో మోటార్ సైకిళ్ల చోరికి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.నాలుగు లక్షలు విలువగల నాలుగు మోటార్ సైకిళ్లను మార్కాపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వీరి అరెస్ట్ కి సంబంధించిన విషయాలను సోమవారం స్థానిక సీఐ కార్యాలయంలో సిఐ సుబ్బారావు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.మార్కాపురం పట్టణానికి చెందిన సయ్యద్ మజీద్, దూదేకుల మొహిద్దిన్ షా, గుంటూరు కి చెందిన పులి అంజిరెడ్డిలు అనే పాత నేరస్తులు ఈనెల 2వ తేదీన మార్కాపురం రైల్వే స్టేషన్ దగ్గరలోని రాయవరం గ్రామాలతో జరిగిన మోటార్ సైకిల్ దొంగిలించిన కేసులో ముద్దాయిలని అన్నారు.గతం లో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లా లలో పలు మోటార్ సైకిల్ ల దొంగతనాలకు పాల్పడి జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు.జైలు లో వున్న సమయం లో ముద్దాయిలకు ఒకరికి ఒకరు పరిచయం ఏర్పడినట్లు చెప్పారు. ఆ క్రమం లో ముద్దాయిలు ముగ్గురు జైలు నుండి విడుదలయ్యాక జల్సాలు చేయడానికి ముగ్గురు కలిసి మోటార్ సైకిళ్ళ దొంగతనాలను



ప్రారంభించారని అన్నారు. జల్సాలకు డబ్బులు కావాల్సి వచ్చి గుంటూరు లో రెండు మోటార్ సైకిల్ లు, వినుకొండలో ఒక బైక్, రాయవరం లో ఒక బైక్ లను దొంగనించారని తెలిపారు.ఆ బైక్ లను ఒక్కొక్కటిగా అమ్ముకుందాము అని నికరంపల్లి గ్రామం సమీపం లో చిల్ల చెట్లలో 4 బైక్ లను పెట్టుకొని , ఒక బైక్ అమ్ముకుందాము అని ముగ్గురు ముద్దాయిలు ఏపీ 40 సి ఎక్స్ 7256 నెంబర్ గల బైక్ పై వస్తుండగా రాబడిన సమాచారం మేరకు అరెస్టు చేయడం జరిగిందన్నారు. మార్కాపురం ఇంచార్జి జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు, మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు పర్యవేక్షణలో



మార్కాపురం సి.ఐ పి.సుబ్బారావు అద్వర్యం లో, మార్కాపురం రూరల్ ఎస్ఐ వి.వేమన తన సిబ్బంది తో బుధవారం ఉదయం మార్కాపురం మండలం లోని కోమటి కుంట జంక్షన్ నుండి నంద్యాల వైపు వెళ్ళే హైవే రోడ్ కోమటి కుంట బస్టాప్ వద్ద మధ్యవర్తుల సమక్ష్యం లో వాహనాలు తనిఖీ చేపట్టామన్నారు ఉదయం 09.30 గంటలకు ముద్దాయిలు బైక్ మీద వస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని అరెస్ట్ చేశామని చెప్పారు. ఈ కేసులో అత్యంత ప్రతిభ కనపరిచిన డి.ఎస్.పి,సి.ఐ, ఎస్.ఐ , పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సార్వత్రిక సమ్మెకు యూ.టీ.ఎఫ్ మద్దత్తు



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

కేంద్రం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్మికులు,ఉద్యోగులు, రైతులు, రైతు కూలీలను, అసంఘటీత రంగ కార్మికులు ను ఇబ్బందులకు గురిచేస్తున్నందున రేపు దేశావ్యాప్తంగా జరిగే సమ్మెకు యూ. టీ. ఎఫ్ మద్దత్తు తెలియజేస్తుందని మాజీ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వర రెడ్డి ప్రకటించారు. యూ. టీ.ఎఫ్ కార్యాలయం లో డాక్టర్ మొర్రి. పిచ్చయ్య జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుచూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దు చేసి కార్పొరేట్ లకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లను ఏర్పాటు చెయ్యడం గర్హనీయం అన్నారు.దేశంలో బ్యాంకుల ప్రైవేటీకరణంకు వ్యతిరేకంగా,లాభాల్లో ఉన్న యల్ ఐ సి ని ప్రైవేటీకరణం చెయ్యడం వ్యతిరేకస్తున్నామన్నారు. రైతులకు మద్దత్తు ధర ప్రకటించకపోవడం, రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేసే విద్యుత్ సవరణ బిల్లు,స్వామినాధన్ సిఫారసులు అమలు చెయ్యకపోవడం, ఉపాధి హామీ పధకాన్ని నీరుకార్చే చర్యలకు వ్యతిరేకంగా ఇ పి ఎఫ్ పెన్షనర్స్ కు కనీస పెన్షన్ ?9,000 ఇవ్వాలని, కార్మికులు పనిగంటలు తగ్గించి ఉద్యోగ భద్రతా పెంచాలని కోరుతూ ఈ సమ్మె కు మద్దత్తు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో పాలగుల్ల రమణారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్, సత్యనారాయణ రెడ్డి, సీపీస్ జిల్లా కన్వీనర్,గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి బ్రహ్మోత్సవానికి క్రిష్ణ కిశోర్‌కి ఆహ్వానం



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

గిద్దలూరు పట్టణంలోనీ శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవశీ పురస్కరించుకుని ఆలయ కార్యనిర్వహణ అధికారి, చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మొదటి ఆహ్వాన పత్రికను అందచేసి బ్రహ్మోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఆయనకు వివరించారు.

# షేక్ గఫూర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జంకె



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మార్కాపురం టౌన్ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ షేక్ గఫూర్ ఇటీవల బైక్ ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్నా మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి బుధవారం గపూర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. గఫూర్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని,డాక్టర్ల సూచనలను తప్పకుండా పాటించాలని సూచించారు.గఫూర్ ను పరామర్శించిన వారిలో రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్, పంబి వెంకట రెడ్డి,సాంబా ,బూదాల గురువయ్య తదితరులు ఉన్నారు.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శప్రాయుడు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 11**

పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాలని వారిని ఆదర్శంగా తీసుకొని అంత్యోదయ దిశగా అడుగులు వేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పీవీ కృష్ణారావు అన్నారు.బుధవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ భారతీయ జన సంఘ పార్టీ పూర్వ అధ్యక్షులు బిజెపి పార్టీ సిద్ధాంతమైన ఏకాత్మ మానవతావాదం అంత్యోదయను ప్రవచించిన దీన దయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలు కొనసాగిస్తామని వారు అడుగుజాడల్లో కార్యకర్తలు అందరూ ఆశయాల కోసం పనిచేయాలని అంత్యోదయ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతంలో పేదవారికి పథకాలు చేరే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, శ్రీకాంత్, సుబ్బారావు, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ కిరణ్, జి సతీష్, వెంకటేశ్వర్ రెడ్డి , నాగరాజు, రమేషు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సమీక్ష

**50% పనులు కూడా పూర్తి కాలేదు అధికారులపై ఆగ్రహం**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి -మహాశివరాత్రికి 20 ప్రత్యేక బస్సులు**





**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 11**

త్రిపురాంతకం మండలం లోని త్రిపురాంతకేశ్వర స్వామి మహాశివరాత్రి ఏర్పాట్లు యుద్ధ ప్రాతికపై పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ త్రిపురాంత కేశ్వర స్వామి ఆల యానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. బస్సుల నిలుపు స్థలం, ఆలయ కొండమీద శుభ్రత, వంటి రోడ్డుమార్గా లను ఏర్పాట్లు పరి శీలించితగిన సూచ నలు చేశారు. రెండు రోజుల్లో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానుండగా 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం పరిసరాల ను పరిశీలించిన స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేశారు. దర్శనం లైన్లో ఖచ్చితంగా నియమా లు పాటించాల న్నారు. ప్రోటో కాల్ ఉన్నవారిని మాత్రమే వీఐపీలుగాగుర్తించా లని తెలిపారు.అన్ని శాఖల సిబ్బంది మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకుని త్రాగు నీరు, లైటింగ్, కుర్చీలు, వంటి ఏర్పాట్లను చేయాల న్నారు. ఎన్ఎస్పి కెనాన్ నుంచి అమ్మవారి గుడి వరకు సిబ్బందిని కేటా యించుకుని ఆదేశా లు ఇవ్వాలన్నారు. మెట్లమార్గంలో దుమ్ము లేకుండా దశలవారీగా నీరు చల్లాలని,ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల గుంతలను పూడ్చాల న్నారు. ఈ మహా శివరాత్రి ఏర్పాటుకు మార్కాపురం గిద్దలూ రు వైపాలెం ఒంగోలు డిపోల నుంచి 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు జేసీ కి వివరించారు. పార్కింగ్, టాయిలెట్స్ పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. 14 వ తేదీ నుంచి 16 వ తేది వరకు ప్రతి రోజు 2వేల మందికి భోజన ఏర్పాట్లు చేయాలని ఆదే శించారు. ఉద్యోగు లందరూ ఐడి కార్డుతో హాజరు కావాలని, ఎన్ఎస్పి కెనాల్ స్నానాల దగ్గర పోలీసులు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డిఎస్పి పి నాగరాజు , డీఎంహెచ్ఓ వాణిశ్రీ, ఎన్.ఎస్.పి డీఇఇ విజయలక్ష్మి, ఇతర అన్నీ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**అద్దంకి, సింగరకొండ పాఠశాలల్లో ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి తనిఖీలు**

**స్టాక్ రూమ్‌లో కెమికల్స్ ఉండటం పై ఆగ్రహం**





**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 11**

పేదరికం చదువుకు అడ్డుకాకూడదనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' పక్కాగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇందేల. లక్ష్మీరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అద్దంకిలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు సింగరకొండ ఆంజనేయస్వామి గుడి సమీపంలోని బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా వడ్డించి, ఆ తర్వాత రుచి చూశారు. రెండు పాఠశాలల్లోనూ భోజనం నాణ్యత చాలా బాగుందని కితాబిచ్చారు. “నేను వస్తున్నానని ఈరోజు మాత్రమే ఇలా వండారా? లేక రోజూ భోజనం ఇలాగే ఉంటుందా?” అని ఆయన విద్యార్థులను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. రోజూ భోజనం ఇలాగే రుచిగా ఉంటుందని విద్యార్థులు బదులివ్వడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం కోడిగుడ్డు, బెల్లం చిక్కీ ఆకుకూరతో కూడిన పప్పు, కూరగాయలతో వండిన కూరలను తప్పనిసరిగా అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు వడ్డించే ముందు హెచ్ఎంలు ముందుగా భోజనాన్ని రుచి చూడాలని స్పష్టం చేశారు.

**స్టాక్ రూమ్‌లో కెమికల్స్‌పై అధికారులకు హెచ్చరిక..:** అద్దంకి బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన సమయంలో ఆహార పదార్థాలు నిల్వ ఉంచే స్టాక్ రూమ్‌లో సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన కెమికల్స్ ఉండటాన్ని ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి గమనించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన, ఆ కెమికల్స్ పొరపాటున ఆహార పదార్థాలపై పడితే ప్రమాదమని హెచ్చరించారు. తక్షణమే వాటిని అక్కడినుంచి తొలగించాలని, స్టాక్ రూమ్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కఠినంగా ఆదేశించారు. అనంతరం సింగరకొండ ఆంజనేయస్వామి గుడి దగ్గరలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి, మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ?ఈ పర్యటనలో ఆయన వెంట డి.ఎస్.ఓ పద్మశ్రీ, సివిల్ సప్లైస్ డి.ఎం వరలక్ష్మి, జిల్లా గురుకులాల అధికారిణి జయ, సమగ్ర శిక్ష జిల్లా బాలిక సంరక్షణ అధికారిణి హేమలత, ఫుడ్ సేఫ్టీ అధికారి మహమ్మద్ షంషీర్ ఖాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మండలంలోని కొత్తపాలెం జడ్. మేకపాడు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి. రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో రాము మాట్లాడుతూ రబీ సీజన్లో పంట వేసిన రైతులందరూ అన్నీ ల్యాండ్ పార్సెల్స్ పంట నమోదు చేసుకోవాలని సూచించారు,కంది పంట కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొనుటకు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పొలం వున్న రైతులందరూ తప్పనిసరిగా మీ ఆధార్ పట్టాదారు పాసు పుస్తకం ద్వారా రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నచో మీకు ఒక రైతు యూనిక్యూ నెంబర్ వస్తుంది అని తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ లో అన్నీ పథకాలకు అర్హులు



అవుతారని తెలియజేసారు, ప్రస్తుతం రైతులకు క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యసాయ యంత్రసేవలు ఎప్పుడైనా, ఎక్కడైనా ఆంధ్రప్రదేశ్ అంతటా పొలంలో వ్యవసాయ యంత్రాలు అద్దెకు అందుబాటులో ఉంచడం కోసం ఒకే యాప్ లో అనగా రైతు లేదా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉబరై సేషన్ అఫ్ ఫార్మ్ మెషినరీ అనే యాప్ అందరికీ అందుబాటులో ఉందని కావున రైతులు అందరూ యాప్ లో నమోదు చేసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పొన్నలూరు వ్యవసాయ విస్తరణఅధికారి ఇ. సుధీర్ కుమార్, కే. అగ్రహారం గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.కిషోర్ బాబు, కోటపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు కే.మధు, బహుళ విస్తరణ అధికారి కే. స్వర్ణ ఆయా రెండు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకునాంపురం పాఠశాలలో శుభదిన్ భోజనం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మండల పరిధి లోని ఏకునాంపురం ఎంపిపిఎస్ స్పెషల్ పాఠశాలలో బుధవారం టి. చిన్న బాలగుంటయ్య కుమారుడు జోగేంద్ర పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు శు భదిన భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వీట్లు, భోజనాన్ని ఆస్వాదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. నాగయ్య మరియు పాఠశాల సిబ్బంది శుభదిన భోజనం ఏర్పాటు చేసిన చిన్న బాలగుంటయ్య ను ప్రత్యేకంగా అభినందిస్తూ జోగేంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అతను చదువులో మరియు జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ షబ్బీర్, అంగన్వాడీ టీచర్ పెద్దక్క, ఎస్ఎంసి చైర్మన్ బాల అంకమ్మ కె పద్మ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం

**ఏపిఎం లక్ష్మీనారాయణ**



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం వెలుగు కార్యాలయంలో బుధవారం సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏపీఎం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడ్ క్యాపిటల్ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏపీఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, లబ్ధిదారులు ఆహార పదార్థాల ప్యాకెట్ల తయారీ మరియు విక్రయం చేపట్టేందుకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.40 వేల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శిక్షణలో భాగంగా వ్యాపార నిర్వహణ, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ పద్ధతులు వంటి అంశాలపై వివరంగా చర్చించారు.లబ్ధిదారులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకుని స్వంత వ్యాపారాలను విజయవంతంగా నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి లు టి. కాశయ్య, ఐ. మస్తాన్ రెడ్డి, యం వి నారాయణమ్మ, అకౌంటెంట్ సువార్తమ్మ మరియు సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు రంగారాయుడు చెరువు పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**- విద్యుత్ ఒంగోలు డిఈఈ కె.వి. పాండురంగారావు**

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 11**

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 09-00 గంటల నుండి మధ్యాహ్నం 02-00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఒంగోలు డిఈఈ కె.వి. పాండురంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. 11 కెవి రాజా పానకాల రోడ్డు ఫీడర్,11కెవి గొడుగు పాలెం ఫీడర్ లలో విద్యుత్ సరఫరా ఉండదు, నూతనముగా 11 కెవి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఫీడర్ లైన్ వర్క్ జరుగుతున్నదని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి 33 కెవి ఆల్టర్నేట్ లైన్ వర్క్ జరుగుతున్నదని తెలిపారు. కోర్ట్ సెంటర్ , సెంట్రల్ కేఫ్, శ్రీగిరి కొండమీద, రాజా పాలకాల రోడ్డు, లేబర్ ఆఫీసు రోడ్, జమ్మి చెట్టు బజారు, పోకల బజార్ ,సాయిబాబా టెంపుల్ ఎదురు, హారే రామ బజార్ , నారాయణ కాలేజ్ , ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, గద్దలగుంట, ప్రాంతాల్లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 04.00 గంటల వరకు 11కెవి లాయర్ పేట ఫీడర్, 11 కెవి విఐపి ఫీడర్ , గాంధీ పార్క్ పక్కన నూతనముగా విద్యుత్ టవర్ లైన్ నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. ఈ కారణంగా వంట కాలనీ, మీరావలి బేకరీ, గాంధీ పార్క్ మెయిన్ గేట్ , మాంటిసోరి స్కూల్ , కొండయ్య బొంకు, సాయిబాబా టెంపుల్ , గాయత్రి మందిరం , బెథూన్ నర్సింగ్ హోమ్, విన్నకోట వారి వీధి, ఖద్దరు ఆఫీసు రోడ్, సిద్ధా రాఘవరావు బజార్, ఉమామహేశ్వర కాలేజ్ , ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావున వినియోదారులందరూ సహకరించాలని డిఈఈ కోరారు.

# బీచ్ ఫెస్టివల్‌కు పటిష్ట బందోబస్తు - జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

## - బీచ్ ఫెస్టివల్‌కు ట్రాఫిక్, భద్రత, సముద్ర స్నానాలపై ప్రత్యేక చర్యలు





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహించనున్న సింగరాయకొండ,పాకాల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభూతితో పాటు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. బీచ్ ఫెస్టివల్‌కు భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, సముద్ర తీర ప్రాంతం, పరిసర ప్రాంతాలు, వాహన పార్కింగ్ స్థలాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు అన్నింటిలోనూ పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఫెస్టివల్ రోజుల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. బీచ్‌కు వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గాలు కేటాయించడంతో పాటు, రెండు చక్రాల, నాలుగు చక్రాల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేసి, పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ--ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీచ్‌కు వచ్చే మార్గంలో వాహనాలు ఆగిపోతే వెంటనే తొలగించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. సముద్రంలో స్నానం చేసే ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు, మెరైన్ సిబ్బంది, 50 మంది గజ ఈతగాళ్లను నియమించనున్నట్లు తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే సముద్ర స్నానాలకు అనుమతి ఇస్తామని చెప్పారు. ఎవరూ సముద్రంలో లోతుగా వెళ్లకుండా సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించనున్న కాంపిటేటివ్ గేమ్స్, వినోదాత్మక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు సురక్షితంగా జరిగేలా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల వేదికల వద్ద, ప్రేక్షకుల ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తారన్నారు. ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఎవరైనా ఉత్సాహంలో మితిమీరకుండా శృతిమించకుండా, నిర్ణయించిన పరిమితులను దాటకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సముద్రంలో ప్రమాదకరంగా ప్రవర్తించకూడదని, మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరించారు. పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, వాహనాలను అనుమతించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలపాలని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, ప్రజలందరూ పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బీచ్ ఫెస్టివల్‌ను సురక్షితంగా, ఆనందంగా, గుర్తుండిపోయే విధంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఫెస్టివల్ ప్రాంతమంతా సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు, అనుమానాస్పద కదలికలపై వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని చెప్పారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, మెరైన్ సీఐ జి.శివన్నారాయణ సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర, టంగుటూరు ఎస్సై నాగమలేశ్వరరావు, జరుగుమల్లి ఎస్సైబి. మహేంద్ర, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు పరీక్ష స్టేషనరీ పంపిణీ చేసిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

రాచర్ల మండలం అనుములవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష స్టేషనరీ విద్యార్థులకు స్టేట్ వైసీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుకున్న 40 మంది విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసి అతి త్వరలో జరుగుతున్న పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులు పరీక్షలు రాయాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గోటికే రవీంద్రనాథ్ రెడ్డి, జాఫ్రుల్ల ఖాన్, ముడియం వెంకట్రామిరెడ్డి,పాలుగుల్ల శివారెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, రామరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీఆర్వో రమణ ను పరామర్శించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విఆర్ఓ రమణ గాయపడ్డాడు. గిద్దలూరు ఆసుపత్రిలో రమణ చికిత్స పొందుతుండగా గిద్దలూరు వైసిపి నాయకులు ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి రమణను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రమణ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల సూచించారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి తో గోటికే రవీంద్రనాథ్ రెడ్డి,గోటికే ప్రసాద్ రెడ్డి, చోళ్ళవీడు ఎంపీటీసీ సుబ్బారాయుడు, పిచ్చిరంగయ్య ,వైసిపి నాయకులు ఉన్నారు.

## భవన నిర్మాణాల అనుమతుల జారీలో జాప్యం ఉండరాదు - జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి






**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 11**

ఒంగోలు అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ పరిధిలో జరిగే భవన నిర్మాణాలకు అనుమతుల జారీలో జాప్యం ఉండరాదని జాయింట్ కలెక్టర్ కల్ప నాకుమారి స్పష్టం చేశారు. ఈ సంస్థకు వైస్ చైర్మన్ గా ఉన్న ఆమె బుధవారం సిబ్బందితో ప్రకాశం భవనంలో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహిం చారు. పట్టణ ప్రణాళిక విభాగా నికి సంబంధించి ప్రస్తుతం అమలవుతున్న ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్, ఏపీ డి.పి.ఎం.ఎస్, ఇంజనీరింగ్ విభాగము, గ్రామ పంచాయతీలలోని భవన నిర్మాణాలకు ఇచ్చే అనుమతుల్లో పురోగతిపై ఆరా తీశారు.

## భైరవకోనలో భక్తుల రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్టు తొలగింపు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు భైరవకోనలో భక్తుల రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్టును బుధవారం తొలగించారు భక్తులు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న చెట్టు భక్తులకు అసౌకర్యంగా మారింది.ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన సూచనలతో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య కూలీలను పిలిపించి ఆలయ సిబ్బంది సమక్షంలో చెట్టును సురక్షితంగా తొలగించారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లు పై అధికారులతో సమీక్ష -జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు





**పెద్దదోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి11**

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని, శ్రీశైలం వెళ్లే యాత్రికులకు, ఎటువంటి ఇబ్బంది కలగకుండ పలు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు. తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి అధ్యక్షతన సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు అలాగే , త్రాగునీటి చలివేంద్రాలు, మరియు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, తెలియజేశారు. అనంతరం బస్సులు ఆపేందుకు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. పార్కింగ్ స్థలంలో టెంట్లు కుర్చీలు ఏర్పాటు చేయాలి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డిఎస్పి పి నాగరాజు , మార్కాపురం డి డి ఓ బాలునాయక్, యర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్, ఎస్సై వెంకట రమణయ్య, ఎంపీడీవో ప్రసునా దేవి, తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, ఆర్డబ్ల్యూసీ భ్రమరాంబిక దేవి, చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, ఇతర అన్నీ శాఖల, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దద్దాల ను మర్యాదపూర్వకంగా కలిసిన లింగంగుంట్ల నాయకులు



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి11**

హనుమంతునిపాడు మండలం లింగంగుంట్ల పంచాయతీ కి చెందిన వైఎస్ఆర్సిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం కనిగిరి లోని వైసిపి కార్యాలయంలో నియోజక ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గ్రామ కమిటీలకు నియామకాల గురించి చర్చించారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ ను దుశ్శాలువ ఘనంగా సన్మానించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దద్దాల నారాయణ యాదవ్ వారికి సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య, కేతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,కేతిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కేతిరెడ్డి సురేష్ రెడ్డి, కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, బంగారు బ్రహ్మయ్య, కేతిరెడ్డి కాశిరెడ్డి, కోలా మత్తయ్య పాస్టర్), కొదమల మోజేష్, రాపతాటి నారాయణ, కొదమల కిషోర్ బాబు, కొదమల ఇస్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి దేవస్థానంలో

# వైభవంగా గ్రామోత్సవం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం వేద పారాయణం, మహాగణపతి, అరుణ మహాసార హోమాలు, లము పూర్ణాహుతి, సాయంత్రం ఐదు గంటలకు వేద పారాయణం, దీక్ష హోమాలు , అశ్వవాహన సేవ భక్తుల హర్షధ్వానాల మధ్య వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు తదుపరి స్వామివారి గ్రామోత్సవం మంగళ వాయిద్యాలు నాదం, వేదమంత్రోత్సవాల మధ్య స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వాహనంలో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు గ్రామ ప్రజలు ఇండ్ల దగ్గర స్వామివారికి పారువోసి దీపారాధనలు చేసి హారతులు బట్టి భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్‌కు నివాళులర్పించిన కొండిశెట్టి



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 11**

బిజెపి స్థానిక కార్యాలయంలో దీన్‌దయాళ్ సమర్పణ్‌దివస్ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం స్మరించుకోవాల్సిన మహానేత పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ఆయన జీవితమంతా దేశ సేవకే అంకితం చేశారని ఆయన అన్నారు. చిన్ననాటి నుంచే అనేక కష్టాలు ఎదురైనా, దేశభక్తి మరియు సమాజ సేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా దేశ రాజకీయాల్లో సాంస్కృతిక విలువలు, జాతీయత, సమగ్ర అభివృద్ధి అనే సిద్ధాంతాలను ఆయన ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన "అంత్యోదయ" మరియు "ఏకాత్మ మనవతా సిద్ధాంతం" భారతదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచాయని కొండిశెట్టి వెంకటరమణయ్య అన్నారు.

## సర్వేలు, సోషల్ ఆడిట్ పై సమీక్ష సమావేశం ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎంపీడీవో కార్యాలయం మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల పనితీరు, పెండింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ సచివాలయాల సిబ్బంది ఇంటి పన్ను వసూళ్లు, స్వామిత్వ నమోదు, యుఎఫ్ఎస్ సర్వేలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఐవిఆర్ఎస్ కాల్స్ పై పూర్తి అవగాహన కల్పించి, అందుతున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఉపాధి హామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో సోషల్ ఆడిట్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని, సోషల్ ఆడిట్ కు వచ్చిన అధికారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మారెడ్డి, ఏపీవో సుబ్బారావు, గ్రామ సచివాలయ సిబ్బంది, సోషల్ ఆడిట్ సభ్యులు, పిడిఓలు, ఇఏలు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటిక స్థలం పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 11**

ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామంలోని సర్వే నెంబర్ - 15 లో కేశవరాజు కుంట వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి బుధవారం పరిశీలించారు. ఒంగోలు నగర ముస్లింలకు స్మశాన భూమిని కేటాయించే విషయంపై ఆమె పర్యటించారు. ఇక్కడ ముస్లింలకు స్మశాన స్థలం కేటాయించడం కోసం స్థలాన్ని అన్వేషించేందుకు జాయింట్ కలెక్టర్, ఆర్టీవో, మునిసిపల్ కమిషనర్, మున్సిపల్ ఈఈ, సర్వే శాఖ సహాయ సంచాలకులు, ఇరిగేషన్ ఎస్.ఈ. లతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ కేశవరాజు కుంట వద్ద పర్యటించారు. ఆమె వెంట ఆర్డిఓ ప్రసన్న కుమారి, ఒంగోలు తహశీల్దార్ పిన్నిక మధుసూదన్ రావు, కమీషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, టిపిఎస్ రసూల్, సర్వేయర్ నాళం వెంకటేశ్వర్లు, సంబంధిత ఉన్నతాధికారులు ఉన్నారు.





# నేడు గుంద్రెడ్డిపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేత



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలోని గుంద్రెడ్డిపల్లి గ్రామానికి ఈ నెల 12వ తేదీ గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు.మండలంలో ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా అమలు జరుగుతున్న కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా గుంద్రెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 12వ తేదీన కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు .ఆ కారణంగా ఆ గ్రామానికి ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని, కావున ఆ గ్రామానికి చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శ్రీనివాసులు కోరారు.

# వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం అందించాలి

**– రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇందేల లక్ష్మీరెడ్డి**



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 11**

సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇందేల లక్ష్మీరెడ్డి చెప్పారు. బుధవారం ఒంగోలు ,కొత్తపట్నం,ప్రాంతాలలో కె.జి.బి.వి , సాంఘీక సంక్షేమ శాఖ బాలురు, బాలికల వసతి గృహాలు, బి.సి సంక్షేమ శాఖ వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించారు.కొన్ని చోట్ల రైస్ గంజి వంచటం గమనించి ,గంజి వంచటం వల్ల పిల్లలకి అందే పోషకాలు బయటకి పోతాయని ఇంకోసారి ఇలా చెయ్యొద్దని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ తప్పక అమలు చేయాలన్నారు. ప్రభుత్వం మీకోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తుందని మీరు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పర్యటనలో ఆయన వెంట డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, సమగ్రశిక్ష బాలికా సంరక్షణ అధికారి హేమలత, డి.ఎస్.వో పద్మ శ్రీ, బి.సి వెల్ఫేర్ అధికారి నిర్మలా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ ప్రార్థనల కోసం వెసులుబాటు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలిపిన ఖాజా రసూల్ (కావేరి).

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి11**



రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే ప్రార్థనల నిమిత్తం వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డీ. ఫరూక్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా రసూల్ (కావేరి) కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు మోపాడులో మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని వర్ధంతి వేడుకలు.

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 11**



కనిగిరి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు తొమ్మిదవ వర్ధంతి వేడుకలు గురువారం మండలంలోని మోపాడు గ్రామంలోని నిర్వహిస్తున్నట్లు ఇరిగినేని రవీంద్రబాబు తెలియజేశారు. ముందుగా బొట్లగూడూరు గ్రామంలో ఉదయం 11గంటలకు ఇరిగినేని పూలమాలవేసి, అనంతరం మోపాడు గ్రామంలోని ఇరిగినేని ఘాటు వద్ద 11.30 గంటలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవుతారు. కావున నియోజవర్గంలోని ఇరిగినేని అభిమానులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కోఆర్డినేషన్ సమావేశాన్ని కనిగిరి శాసనసభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌక్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గండదీపాల నిర్వహణకు పోలీసు శాఖ, ఫైర్ డిపార్ట్మెంట్, రెవెన్యూ ఆలయ అధికారులు గ్రామస్థులతో చర్చించి కార్యక్రమంను సజావుగా జరిగేటట్లు చూడాలని వివో నరసింహబాబుకు మరియు వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న అదే నారాయణకు తెలియజేశారు ఆలయ పరిసరాల్లో విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, క్యూలైన్లు క్రమబద్ధంగా ఏర్పాటు చేసి దర్శనం సులభంగా జరిగేలా చూడాలని తెలిపారు. అన్నదానం జరిగే చోట ఎక్కువమంది శానిటేషన్ సిబ్బందిని నిర్మించుకోవాలని, భక్తుల భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తును



పటిష్టంగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పార్కింగ్ విషయంలో పోలీస్ శాఖ వారికి భక్తులు పూర్తిగా సహకరించాలని అలాగే ఎటువంటి అగ్ని మాపక ప్రమాదాలు జరగకుండా ఫైర్ ఇంజన్, ఒక జెసిబి ని అందుబాటులో ఉంచాలని అన్నారు ఆలయ పరిసర ప్రాంతాల్లో త్రాగునీరు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో సాఫీగా జరిగేలా



ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని సూచించారు సమావేశంలో డిడిఓ మండల స్పెషల్ ఆఫీసర్ కె శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, అట్లూరి రామకృష్ణంరాజు, పాలపర్తి నారాయణరావు, కొమ్మినేని వెంకట్రావు సందలూరి బాలకాసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అక్షరాస్యత తోనే దేశాభివృద్ధి

**ఎంపీడీవో కాసిం పీరా -అర్ధవీడులో అక్షరాంధ్ర కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో**





**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 11**

మహిళల అక్షరాస్యత తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో కాసిం పీరా అన్నారు. మండల కేంద్రమైన అర్ధవీడులో అర్ధవీడు 3 వి ఓ ఏ మోదాల లక్ష్మిదేవి ఆద్వర్యంలో వాలంటీర్ రసూల్ బి లు నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వయోజనుల నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా తీర్చి దిద్దేందుకు వీలుగా మండలంలో అక్షరాంధ్ర కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాల్లో అక్షరాస్యులుగా మారడం వల్ల చిన్న చిన్న పదాలు, వాక్యాలు రాయడం, చిన్న చిన్న లెక్కలు చేయడం, తన సంతకం చేయడం నేర్చుకోవడం, ప్రయాణాల్లో బస్సులపై ఉన్న ఊరి పేర్లు చదివి తెలుసుకోవడం, లాంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన తెలిపారు. విద్యతో విజ్ఞానం పెంపొందించుకోని కుటుంబ అభివృద్ధి సాధించవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటే మంచి విజ్ఞానాన్ని తెలివిని పెంపొందించుకోవచ్చని సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవచ్చని తెలిపారు. అన్ని విధాలుగా కుటుంబం అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఇంటికి ఇల్లాలు మహిళ కాబట్టి మీరు జ్ఞానాన్ని పెంపొందించుకుంటే మీ పిల్లలకి మంచి భవిష్యత్తు అందిస్తారని కావున ప్రతి ఒక్కరు రాత్రిపూట జరిగే తరగతులకు ఒక గంట కేటాయించి చదువుకోవాలని తెలిపారు. తదుపరి ప్రభుత్వం సరఫరా చేసిన పుస్తకాలను శిక్షకులకు ఎంపీడీఓ ఖాసింపీరా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఖాసింపీరా , విఓఎ మోదాల లక్ష్మిదేవి, వాలంటీర్ లు, శిక్షణ పొందుతున్న నిరక్షరాస్యులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కనుసన్నల్లోనే చిన్నారులకు మంచి అలవాట్లు

**కమీషనర్ రమణ బాబు**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 11**

ఇంట్లో తల్లిదండ్రుల వలననే పిల్లలకు కు మన సంస్కృతి , సంప్రదాయాలు ఆలవడతాయని, పేర్కొన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు చూసే పిల్లలు నేర్చుకుంటారని, మనం ఎడిచేస్తే అదే చిన్నవయస్సులో వారుగమనించి నేర్చుకుంటారని అన్నారు. ఎప్పుడైతే కుటుంబం వ్యవస్థ బాగుంటే అక్కడినుంచి పిల్లలు మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆయన పేర్కొన్నారు. బుధవారం నాడు కమీషనర్ రమణ బాబు కొంగలవీడు రోడ్డులో పారిశుధ్యం పనుల తనిఖి కి వెళ్ళినప్పుడు ఆయనకు ఒక అరుదైన సంఘటన కాంతపడింది, ఆడిచూసి కమీషనర్ ముగ్ధుడై పోయారు. విషయానికి వస్తే కొంగలవీడు రోడ్డులో చెత్త సేకరించే పారిశుధ్యం కార్మికుడు ఇంటి వద్దకు వచ్చి విజిల్స్ వేయగానే రెండు ఇండ్ల లోని ఇరువురు ముక్కుపచ్చలారని చిన్నారులు ఇరువురు దస్టుబిన్లను తడి, పొడి చెత్త వేరువేరుగా వచ్చి కార్మికునికి అందించారు ఆడిచూసి కమీషనర్ ఆఇరువురు చిన్నారులను అక్కున చేర్చుకొని వారికి చాకలెట్స్ ఇచ్చి వారిని ముద్దాడి అభినందించి పై విధంగా వ్యాఖ్యానించారు. ప్రధానంగా ఇండ్లలో ముక్కుపచ్చలారని ఆడ పిల్లలు తల్లి చేసే పనులను గమనిస్తుంటారని తల్లి పొరక పట్టుకుని ఇల్లు శుభ్రం చేస్తున్నా , తుడుస్తున్నా , బట్టలు మడతాలువేస్తున్నా గమనించి వారు అదేపనిని చేస్తుంటారని, ఇక్కటినుంచే పారిశుధ్యం పట్ల ఇంటి శుభ్రత పట్ల మక్కువ కలుగుతుందని పేర్కొన్నారు. పారిశుధ్యం ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని మనము వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ చర్యలవలన పిల్లల్లో గ్రామం, పట్టణం శుభ్రం గా ఉండాలనే ఆలోచన చిన్నతనం లొనే మనసులో పడుతుందని , అప్పుడే వారు మంచి పౌరులుగా తయారౌ తారని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే పిల్లకు పారిశుధ్యం , పట్ల అవగహన కల్పించాలని కమీషనర్ రామణ బాబు పేర్కొన్నారు.

# వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి పిలుపు.**

**గిద్దలూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 11,**



వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలనీ,ఎక్కడైనా వెట్టి చాకిరి బాధితులు ఉన్నట్లయితే వారిని గుర్తించాలని, గిద్దలూరు తహసీల్దారు ఆంజనేయ రెడ్డి పిలుపు నిచ్చారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 1976 అమలు 50 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వర్ణోత్సవాల వేడుకలు ఫిబ్రవరి 09 నుండి 15 తేదీ వరకు జరుగుచున్నందున మార్కాపురం జిల్లా వెట్టి విమోచన కోలీషం ఆధ్వర్యంలో గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం లో మార్కాపురం జిల్లా కన్వీనర్ నంది నాగయ్య అధ్యక్షతన ,తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి,సీనియర్ అడ్వకేట్ , నోటరీ అయిన ఎస్ కే యాసిన్ భాష చేతులమీదుగా గోడ పత్రికను,కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యవస్థ బాధితులను గుర్తించి వారిని బానిసత్వం నుండి విముక్తి కలిగించి ,పునరావాసం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు,అడ్వకేట్ యాసిన్ భాష మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యవస్థ ను ప్రోత్సహించిన,లేదా ఆర్థిక దోపిడి, బానిసత్వం ప్రోత్సహించినవారికి 3 సంవత్సరములు జైలు శిక్ష,2 వేల రూపాయలు జరిమాన విధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వెట్టి విమోచన వేదిక గిద్దలూరు డివిజన్ కన్వీనర్ చిట్లూరి ఏలియా, స్పీడ్ ఎన్జీవో డి.యోబు,రీడ్ సంస్థ ప్రతినిధి బ్లెస్సింగ్ టన్, బాబ్జీ,లార్డ్ ఎన్ జీ ఓ ఎన్ ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై 12న అధికారులతో సమావేశం

**డివిజనల్ అధికారి కె శ్రీనివాసరెడ్డి**

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన మండలంలోని భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానాల్లో ఈ నెల 15న జరగబోయే మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు ఈ నెల 12న సి.ఎస్.పురం, పామూరు మండలాల అధికారులతో సమన్వయ సమావేశాన్ని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు కనిగిరి డివిజన్ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన వేలాది మంది భక్తులు ఆలయాలను సందర్శించే అవకాశమున్నందున ముందస్తు ఏర్పాట్లు గురించి చర్చించుటకు సి.ఎస్.పురం, పామూరు మండల స్థాయి అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బంది తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని కోరారు. అలాగే ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించిన పూర్తి వివరాలు, సిబ్బంది వినియోగంపై సమాచారంతో సమావేశానికి రావాలని ఓ ప్రకటనలో తెలిపారు.

# శేషయ్య మృతి సాహిత్యానికి తీరని లోటు



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 11:**

కవి, సాహితీ వేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి వెంకట శేషయ్య మృతి సాహితీ లోకానికి తీరని లోటు గా ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసులు అభిప్రాయం వెలిబుచ్చారు. కల్యాణ భారతి సాహితీ సంస్థ తరుపున జరిగిన సంతాప సభకు అలంకారం విజయకుమార్ అధ్యక్షులు గా వ్యవహారించారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా లో ఒక మంచి కవి గా శేషయ్య పేరు తెచ్చుకున్నారని, పటుత్వం గల పద్యం వ్రాయడం లో వారు ఒకరు అన్నారు.జిల్లా రచయిత ల సంఘానికి వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమం లో కల్యాణ భారతి సంస్థ కార్యదర్శి గణపతి రాజు వెంకట మాల్యాద్రి, అన్నమయ్య సాహిత్య వేదిక కార్యదర్శి జి. వి. శేషగిరి రావు,జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, లింగసముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, విశ్రాంత వ్యాయామ పాధ్యాయులు సిహెచ్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్ పరీక్ష వాయిదా

**– ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి**

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 11**

ఈ నెల 15న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో రెగ్యులర్ పద్ధతిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం కోసం ఒంగోలు పట్టణం లోని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో నిర్వహించ వలసిన పరీక్ష వాయిదా వేయబడిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. తదుపరి ఆదేశాలు వచ్చిన తర్వాత తేదీని నిర్ణయించి తెలియజేస్తామని తెలిపారు. మిగిలిన నియామక పరీక్షలు యధావిధిగా ఫిబ్రవరి 15వ తేదీ న నిర్వహించబడతాయని ఈ విషయాన్ని అభ్యర్థులందరూ గమనించగలరని తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com